గాలిపటంలా ఎగురుతూ, ఒయ్యారంగా వంపులు తిరుగుతూన్న వనజ ఉన్నపళంగా వెనక్కి తిరిగి, నన్ను చూసి చిలిపిగా కళ్లు చికిలించి ఒక చిన్ని చిరునవ్వు విసిరేసింది.

దాంతో ఆ ఉదయం నా హృదయం కాసేపు ఊహాలఉయ్యాల లూగి మధురమైన భావాలతో పెనవేసుకున్నది.

ఆ క్షణంలో సగం హారతికర్పూరంలా హరించి పోవటంతో, మరుక్షణంలో ఈ లోకపు సరిహద్దులలో ప్రవేశించిన నన్ను చూసి నేను విరగబడి నవ్వుకోసాగాను.

ఎందుకంటే, కరక్కాయసిరాతో చిత్రించిన కారు మొయిలును తలదన్నిన శరీరచ్ఛాయ, పొడవేగాని వెడల్పు లేని వెదురుబొంగులాటి అవయవసంపద, విప్లవ వాదుల్లా విర్రవీగే నల్లని చింపిరిజుత్తులో విచ్చల విడిగా తొంగిచూసే వెండిరంగు వెంట్రుకల వెటకారము, ముక్కుకూ తనుకూ మధ్యనున్న దూరాన్ని మాయంచేయాలనే ప్రయత్నంలో ఉన్న పలువరుస పటాటోపము — వీటితో కూడుకొన్న నన్నుచూసి ఎవరేనా నవ్వితే ఏమనుకోవాలి?

అందులో ఆ నవ్వు నవ్విన అందాలతారక ఒక కొంటెకోణంగి అయితే, ఇక చెప్పవలసిన పనే లేదు.

ఆ ప్రహసనం గుర్తుకు రావటంతో, అనుకోకుండా మరొక్కసారి బిగ్గరగా నవ్వు వచ్చింది.

“ఏమిటి గురూ, నీలో నీవే అంతగా ఆనందిస్తున్నావు?” అంటూ తలుపులను ఒక్క తోపులో తోసుకొని తుపానులా వచ్చిపడ్డాడు మా ప్రమథగణంలో ప్రథముడైన వెంకటేశ్వరరావు. తిరుపతి వెళ్లివచ్చిన తరవాత ఉద్భవించిన ఈ మహానుభావుడికి తలిదండ్రులు చేసిన నామకరణం వెంకటేశ్వరరావు అయితే, మిత్రబృందం ప్రసాదించిన బిరుదం బుచ్చివెంకయ్య. ఆ సమూహంలో అతి ముఖ్యులైన సభ్యులతో కలిసి ఏర్పడిన సిండికేట్ వాడిని 'బుచ్చి' అనికూడా కేకవెయ్యటం కద్దు.

“ఒరేయ్, బుచ్చి, ఏమిట్రా నువ్వూ నీ వెధవ హడావుడివి? ఎప్పుడు వచ్చినా అడ్వాన్సు నోటీసు లేకుండా తనిఖీకి వచ్చిన స్కూళ్లఇన్స్పెక్టరులా ప్రత్యక్షమవుతావు?” నాకు తెలుసు, వాడు మొత్తానికేదో చిక్కువిడని సమస్యతో సతమతమవుతున్నాడనీ, అందులో అది ప్రేమాయణానికి సంబంధించినదయి ఉంటుందనీ.

దానికి కారణం మీరూ ఊహించేఉంటారు. ప్రేమ గొడవల్లో నానుండి ఏమాత్రం పోటీవచ్చే అవకాశం లేదని వాళ్లకు తెలుసు. అందుకని సన్నిహితులందరూ తరుచు నా దగ్గిరకి సలహాలకోసం వస్తూ ఉంటారు. వారివారి ప్రేమకథల వ్యథలను నా ముందు వెళ్లగక్కి, ధూమపత్రం, తేనీరు నాకు సమర్పించుకొని, ఫలాన్ని, పుష్పాన్ని తమ ఆరాధ్యదేవతల ఫోటోలకు నైవేద్యం ఇవ్వటం ఆనవాయితీ అయిపోయింది.

“గురూ, ముందు ఈ భక్తుడి కానుక అందుకో” అంటూ ఒక బెర్కిలీ సిగరెట్ నా మొహాన పడేసి, వాడొకటి వెలిగించుకొని నెమ్మదిగా ప్రారంభించాడు. “నీ ముడుపు చెల్లించానుగా! ఇక వరం ప్రసాదించటమే తరవాయి.”

“ఒరేయ్ బుచ్చి,నిజలింగప్ప కాంగ్రెసు అధ్యక్షుడుగా ఎన్నికై ఎన్నాళ్లయిందిరా?” అకస్మాత్తుగా వెలువడిన నా ప్రశ్నను విని గుడ్లు తేలేసి, “ఇదేం అన్యాయం

## పి. వి. ఎల్. నరసింహారావు


గురూ, నేనేమన్నా ఇంటర్వ్యూకు వచ్చాననుకొన్నావా కొంపతీసి. అందులో రాజకీయాలంటే మనకు ఒంటికణత తలనొప్పి వచ్చేస్తుంది” అని తలను రెండుచేతులతోను నిమురుకోసాగాడు.

“అది కాదయ్యా, బుచ్చివెంకయ్యా, నీవు చెప్పిన ఫీజు కామరాజుకాలంనాటిది. ఇప్పుడు మనం ఫీజు మార్చేశాం. అందుకూ” అనటంతో, “ఓస్, ఇంతేగదా?” అని తేరుకొని, “దానికేముంది గురూ, ఎంత అదనపు పన్ను విధించినా నోరెత్తని భారతీయుడిలా నీ ఫీజును సంతోషంతో అంగీకరిస్తాను, సెలవియ్” అని డిక్లేర్ చేశాడు.

“అయితే కాచుకో. నీకు నిజంగా నా సలహాయే కనక కావలిసిఉంటే, నేను పూర్తిచేసిన ఒక కథ పూర్తిగా వినాలి” అంటూ తాపీగా సిగరెట్ పొగ వదులుతూ చిరునవ్వు నవ్వసాగాను.

ఉన్నపళంగా కుర్చీలోనించి ఎగిరిపడి “అయ్యబాబోయ్! ఎంత అన్యాయం! ఎంత అన్యాయం! నాకు అసలే కథలంటే బద్ధవిరుద్ధం అని తెలిసికూడా ఇంత కఠినశిక్ష విధించటం న్యాయమేనా?” అంటూ ప్రాధేయపడసాగాడు.

నేనుమాత్రం అచ్చమైన ప్రవరాఖ్యుడిలా తొణకకుండా “అబ్బాయ్, నా దగ్గిర ఆ పప్పులేం ఉడకవు. నీ కథ నేను వినాలంటే, నా కథ నీవు వినవలిసిందే” అని నా తిరుగులేని నిశ్చయాన్ని వెల్లడించాను.



# గాలిపటం



**గాలి ఎటు వీస్తే గాలిపటం అటుగా పరుగెడుతుంది. కొందరు అమ్మాయిల మనస్తత్వం గాలిపటంలా ఉంటుంది. వారు ఎవరిపట్ల ఎందుకు ప్రేమ చూపిస్తారో అర్థంకాదు. ఆ మర్మం తెలియని వెర్రి కుర్రకారు, తల్లడిల్లిపోయి, మతులు పోగొట్టుకొనడం జరుగుతుంది.**

---

ఇక ఎలాగూ తప్పదనుకొని, ఆముదం తాగిన ముఖంపెట్టి, "అలాగే కానియ్, వింటాను" అని కిందికి దిగివచ్చాడు.

ఆ సమయంలో నా కథలు చదివి వినిపించాలని ఇంతకుముందు నేను పడ్డ పాట్లు అన్నీ స్మృతిపథంలో మెరిశాయి.

హైస్కూల్లో చదువుకొనే రోజుల్లో చచ్చి బ్రతికి ఒక కథ వ్రాసి తెలుగుమాష్టారి దగ్గరికి తీసుకువెళ్లితే "ఎక్కడ కాపీ కొట్టావేమిట్రా" అని కండ్లురిమి చూశారు. మరొకసారి చెల్లాయిని పిలిచి బలవంతంగా కూర్చోపెట్టి, ఇదుగో నీకు మంచి నైలానురిబ్బన్లు తెచ్చాను చూడమని, వాటిని ఇచ్చి కథ మొదలెట్టటంతో, "అన్నయ్యా, కథ అయితే బాగానేవుందిగాని, అదుగో అమ్మ పిలుస్తున్న" అని మధ్యలోనే తుర్రుమని పారిపోయింది.

ఇప్పుడు నా కొక నమ్మకమైన శ్రోత దొరికిన ఆనందంతో అరువు సిగరెట్ కాక సొంతసిగరెట్ అంటించి, మరొకటి బుచ్చిగాడికి అందించి కథ మొదలుపెట్టాను. సగం చదివి, "ఒరేయ్ బుచ్చి, కథ నిజంగా వింటున్నావురా" అని గదమాయించడంతో, వాడు తత్తరపడి "నిజంగా గురూ. నీ తోడు. శ్రద్ధగా వింటున్నా" అన్నాడు.

"జాగ్రత్త. అబద్ధాలాడితే నీకు జన్మజన్మలకు ఇష్టంలేని కథలను వినే శాపం తగులుకుంటుంది" అని మరొకసారి హెచ్చరించి, కథ గబగబా పూర్తి చేసి, "ఎలా ఉందిరా?" అన్నాను.

"బ్రహ్మాండంగా ఉంది, గురూ. కాని నీవే మనుకోక పోతే, ఒక చిన్న అనుమానం" అన్నాడు ప్రశ్నార్థకంగా చూస్తూ.

"ఎందు కనుకొంటాను, అడగవోయ్" అన్నాను.

నా హుషారు చూసి ధైర్యం తెచ్చుకొని "ఇంతకూ, ఈ కథలో హీరో ఎవరు గురూ?" అని వాడి యక్ష ప్రశ్న వదిలేశాడు.

"షెభాష్" అంటూ వాడి భుజంమీద ఒక చరుపు చరిచి, "చూశావా, నీకు కథలంటే ఇంట్రెస్టు లేదన్నావు. ఇప్పుడు వినటమేగాక దానిమీద వ్యాఖ్యలు కూడా ప్రారంభించావు. అంటే, నీలో ఎంతో సానుభూతి, రసానుభూతి ఉన్నాయన్నమాట. వాటిని కనుక్కొని ప్రేరేపించాలి. అంతే" అని ఒక చిన్న ఉపన్యాసం ఇచ్చి, నా కథలోని విరుపులను, మలుపులను వాడికి విడమర్చి చెప్పి, "నీవు ఇలాగే నా కథలు వింటూంటే త్వరలో ఒక కథకుడి వవుతా"వని హామీ ఇచ్చి, "ఇక కానియ్ నీ కథేమిటో" అన్నాను ఒక్క గుక్కలో.

"ముందుగా ఇంతవరకు ఈ కథను నీముందు ఉంచనందుకు క్షమించాలి" అంటూ నమస్కారబాణం ఒకటి వదిలాడు.

"అలాగే క్షమించానులే, ఇక కానియ్" అన్నాను.

"వనజ తెలుసు కదూ గురూ, నీకు?"

"ఏ వనజ?!"

"అదే, ఒక నైలాన్‌బాగ్, రెండు పొట్టిజడలు, మూడు నక్షత్రాల బొట్టుతో అందరినీ ఊపేస్తూ మిస్ కళాశాలగా బిరుదుపొందిన లాయర్ వినాయకరావు గారి ఏకైక ముద్దులపటి."

"ఓరి నీ వర్ణన బంగారంకాను, నేను చెప్పలా నీవు కథకుడివై పోతావని. ఇంతకూ నీవు ఆ వనజ వలపులో పడ్డానంటావు" అన్నాను ఒక్క ముక్కలో సారాంశాన్ని వెల్లడిస్తూ.

"అంత తేలిగ్గా కొట్టేయకు, గురూ. అసలు విషయమేమంటే ముందుగా వనజే నా వలపులో పడింది" అని సన్నని మీసం వాజూగ్గా దువ్వుకొని, ముసిముసి నవ్వులు నవ్వసాగాడు.

"అయితే, ఇక ప్రాబ్లం ఏముందోయ్! పెద్దలతో రాయబారాలు జరిపించేసి, ఆ తరవాత మా అందరకూ మోడరన్ కేఫ్‌లో ఒక డిన్నర్ కొట్టించెయ్."

"నో నో, అంత అదృష్టమా. ఈ నా జీవితకథలో ఒక సినిమా విలన్ ప్రవేశించటంతో కథ అడ్డం తిరిగినట్లు నాకు అనుమానంవేసింది."

ఈసారి వాడి ఉత్సాహం సోడా గాస్‌లా చల్లారి పోయింది.

"ఎవడా రాజనాల, ఏమా కథ?"

నా ప్రశ్నకుఏదో గుర్తువచ్చినవాడిలా లేచి నిల్చుని, "నిజం చెప్పు గురూ, నేను అచ్చం సినిమా హీరోలా ఉంటానా లేదా?" అన్నాడు ఉద్రేకంతో. నా కథను అంత ఓపిగ్గా విన్నవాణ్ణి నిరుత్సాహపరచటానికి నాకు మనసు ఒప్పలేదు. పైపెచ్చు, బుచ్చి అందగాళ్ళలో లెక్కే.

"నన్నడుగుతే నీవు సినీ హీరోకన్నాకూడా అందంగా ఉంటావు. పోషణలేక బూజుపట్టి ఇలా మూటలో దాగిఉన్న రత్నంలా ఉన్నావుగాని" అన్నాను. నా సొగసుతో ఉబ్బితబ్బిబ్బైరి అయి అమాంతంగా లేచి నా కంఠాన్ని కౌగిలించుకొని, "నీవే చెప్పు న్యాయం, గురూ, ఆ బ్రూటస్ ఎవడోకాదు మన షణ్ముఖంగాడే" అంటూ మళ్లీ బిక్కముఖం పెట్టాడు.

షణ్ముఖం అసలుపేరు సుబ్బారావు. వాడు మా సిండికేట్ సభ్యుడుకూడాను. ఇది మామూలుగా ఎటర్నల్ ట్రయాంగిల్ వ్యవహారంలోకి దిగిపోయేట్లుగా అనిపించింది నామటుకు నాకు.

"ఇంతకూ ఏమయిందిరా, వివరాలు చెప్పు" అన్నాను ప్రఖ్యాత అపరాధపరిశోధకుడి ధోరణిలో.

"ఇది ఇలా ప్రారంభం అయింది గురూ. ఒకరోజు కాలేజీ లైబ్రరీ రెఫరెన్సుసెక్షన్లో వనజా నేనూ పక్కపక్కన కూర్చుని ఏదో చదువుకుంటున్నాము. తలెత్తి చూసేసరికి నన్ను చూసి చిరునవ్వు నవ్వుతున్న వనజ అనిపించింది. ధైర్యంచేసి పలకరించాను. ... అప్పటినుండి ఎంతో తీయటికబుర్లు చెప్పటం ప్రారంభించింది. ఇది దాదాపు నెలనుండి జరుగుతూవున్నది. రోజూ బీచ్‌లో కలుసుకొని, బఠాణీలు తింటూ, అలలతో ఆడుకొంటూ, నన్నువి డ్యూయెట్లు పాడుకొంటూ. . . కాలానికి గాలం వేసి హాయిగా గడిపాము. ." అంటూ అర్ధాంతరంగా ఆగిపోయాడు, బహుశా మధురస్మృతులను నెమరువేసుకుంటున్నాడు కాబోలు.

"ఆ తరవాత..." అన్న నా పలుకులతో తిరిగి ఈ లోకంలో వచ్చి పడ్డాడు.

"ఆ తరవాత, ఉన్నట్లుండి చెప్పకుండా చేయకుండా కనిపించటమే మానేసింది. ఆ దిగులుతో సతమత మవుతూన్న నాకు మొన్న సాయంకాలం వనజా షణ్ముఖంగాడూ కలిసి కేరింతలాడుతూ చిత్రాలయా నుండి బైటకు వస్తూ అవుపించారు" అంటూ కళ్లవెంట నీరు పెట్టుకోసాగాడు.

"ఒరేయ్ బుచ్చీ, ఆడదానిలా ఆ కన్నీరేమిటిరా? నీవేం భయపడకు. నేను షణ్ముఖంగాణ్ణి కలుసుకొని అసలువిషయం కనుక్కొంటాను. ఈలోపుగా ఇదుగో నేను రాసిన కొన్ని ఉత్తమమైన కథలు ఉన్నాయి. అవి చదువుతూ కాలక్షేపం చేయి" అంటూ ఒక అముద్రిత కథలసంపుటిని వాడిమీదికి విసిరేసి, "అనుమానాలుంటే అడగటం మరిచిపోకు" అంటూ లేచి కూర్చొన్నాను.

"అలాగే గురూ, నీవు చెప్పినట్లే చేస్తా" నంటూ బుచ్చిగాడుకూడా నాతోపాటే లేచి బైటకు అడుగులు వేశాడు.

* * *

"ఒరేయ్ షణ్ముఖం, ఎంతకు చేశావేటిరా ఇన్స్పారెన్సు" అంటూ జబ్బమీద చెయ్యివేసి ఇవతలకు లాగేసరికి, ఉలిక్కిపడి పక్కకు తిరిగి,

"నీవా గురూ, ఏదో ఆలోచిస్తూ నడుస్తున్నానంతే" అంటూ ముఖంమీద ఎక్కడనుండో అరువు తెచ్చుకున్న నవ్వు వెలగబెట్టాడు.

"ఇకమీదట ఎప్పుడూ వీధుల్లో ఆలోచిస్తూ నడవకు అరిస్టోటిల్లా. కొంచెంసేపట్లో ఆ కారుకింద పడిపోయి ఉండేవాడివే నేనివతలకు లాగకపోతే" అంటూ నెమ్మదిగా నెమ్మదిగా రెండు అంటించాను.

వాడు దానికి జవాబుగా, ఓ వేదాంతి ధోరణిలో "నాకు తెలీక అడుగుతాను. ఏమిటి నష్టం?" అని తీవ్రంగా ప్రశ్నించాడు.

"ఒరేయ్, షణ్ముఖం, ఆ మాట అంటున్నది నీవేరా? నీ కేమి లోటు వచ్చిందిరా ఇప్పుడు చావు కోరుకోవటానికి?"

"అలా అడుగు గురూ, చెబుతాను నీకు నా ట్రాజడీని" అంటూ తానొక సిగరెట్ వెలిగించుకొని, వలయాల్లా తిరుగుతూన్న పొగలవంక చూస్తూ నా కొక సిగరెట్ అందించి మొదలు పెట్టాడు.

"వనజ నీకు తెలుసుగా?" అంటూ సూటిగా నా కళ్లల్లోకి చూశాడు.

రోగీ వైద్యుడూ కలిసి కోరిన పాలలాటి వనజ ప్రసక్తి రావటంతో చెవులను రిక్కించి ఏం చెబుతాడో విందామని సావధానుణ్ణపోయాను క్షణంలో.

"నేరుగా అసలు విషయం చెప్పేస్తాను విను. సరీగా పదిరోజులనాడు టెన్నిస్ టోర్నమెంట్సు జరిగాయి గుర్తున్నవి కదూ? పోటీలన్నీ అయిన తరవాత, ప్రథమ బహుమతి కప్పు అందుకొన్న నా దగ్గిరికి వచ్చి "నా అభినందనలు అందుకోండి" అంటూ చిలిపిగా నవ్విన వనజను చూసి ముందు కూర్చుపోయాననుకో. అప్పటినుండి నిన్నటిదాకా కలిసి కాఫీహోటల్లో, సినిమాహాల్లో బలాదూరు తిరగామంటే నమ్ము. నోరు తెరిచి చెప్పలేదనుకో పూర్తిగా పెళ్లి చేసుకోవటం నిశ్చయం అయిపోయినట్లే ప్రవర్తించింది" అంటూ ఆగిపోయాడు.

"అయితే ఇంతకూ ఇప్పుడు ముంచుకువచ్చిం దేమిటిరా?"

"ఏంలేదు నిన్నటినుండి కనిపించటం మానేసింది."

"ఓస్, ఆమాత్రానికే అంత బెంబేలెత్తటం దేనికి. తిరిగి రేపు కనిపిస్తుందేమో?"

"ఊహూఁ! ఏమీ లాభంలేదు. అతి విశ్వసనీయమైన వార్త. వనజ పరోకల్లే పెళ్లాడబోతున్నది" అంటూ తీవ్రంగా మొహం పెట్టాడు. బహుశా బుచ్చిమీదకు మనసు మార్చుకొన్నది కాబోలనుకొని

## అంబుధి (లో)...!

### కొప్పర్తి రామారావు

ఒక శుభోదయాన్న
'సమస్తం' రంగరించి — మురళితో
అందించాలని
ఆకాంక్ష . . .

చమురు వున్న దీపంతో
వేసిన పురుగు పందెం — దాని
జ్వాల ఛాయకే
మసిగా మారింది దాని చందం — లేని శిక్ష?

సమస్యల తోరణాల కారణాలు
పచనంగాక నిర్వికారమవటంతో
"జాకెట్ల" జీవితంలో
అనుమానాస్పద ఛాయలవల్ల
హాత్యలెన్నో వినబడుతున్నాయ్ —

ఆకతాయికారు పనులతో
రగులుకున్న 'రష్య' — తీరని ఆశలు రేపి
విజృంభించి
ఊరంతా చుట్టింది — 'అవ్వ!'

ఒక శుభోదయాన్న
'సమస్తం' రంగరించి — మురళితో
అందించాలని
ఆకాంక్ష . . .

విశ్వాసం, అనురాగం, విశాలహృదయం
చూపే కరుణామూర్తులకోసం
నా
నిరీక్ష —

★

"ఎవడురా, ఆ దుష్టుడు" అన్నాను సానుభూతి కనబరుస్తూ.

"ఎవడో ఓ చచ్చు వెధవ, ఎవడైతేనేం? వరసకు బావ, పేసయింది ఐ. ఎ. ఎస్., పేరు భాస్కరం."

"ఒకవేళ ఆ వార్త అబద్ధమేమో?"

"నోనో, వనజ నోటినుండి ఆవార్త విన్నవాళ్ళద్వారా నేను విన్నాను గురూ!"

"అయితే, ఇప్పుడేం చేదామనుకొంటున్నావ్?"

"చేయటం కాదు. ఆత్మహత్య చేసుకోందామనుకొంటున్నాను" అన్నాడు నిర్లిప్తంగా.

"నో నో, మై డియర్ బాయ్, టేకిటీజీ దీనికేదో ఒక పరిష్కారం కనుక్కుందాం. నా దగ్గిర నుంచి మళ్ళీ వినేదాకా ఆ మాటమాత్రం తలపెట్టకు సుమా" అంటూ హెచ్చరించి, ముందుకు సాగిపోయాను. నా పని 'పెనంనుండి పొయ్యి' లోకి పడిన శలభం మాదిరి అయిపోయింది.

* * *

అరగంట సేపు ధారాపాతంగా కురిసిన వర్షం అప్పుడే వెలిసిపోయింది.

వరండాలో కూర్చుని ఒక పెర్రీమేసన్ నవల చదువుకొంటూ ప్రకృతి అందాన్ని ఆస్వాదిస్తున్నాను. రోడ్లన్నీ తుప్పు దులిపివేయబడ్డ కత్తుల్లా తళతళమని మెరుస్తున్నవి. పిల్లలు కాగితాల పడవలు చేసి సైడుకాలవల్లో వదలుతూ వినోదిస్తున్నారు. మరి కొంచెం పెద్దపిల్లలు వింత వింత గాలిపటాలను ఆకాశంలోకి వదులుతూ పోటీలు పడుతున్నారు. క్షణ క్షణం వింత వింతఅందాలను సంతరించుకొంటూన్న ఇంద్రధనుస్సు కంటికి ఎంతో ఇంపుగా అవుపిస్తున్నది.

ఇంతలో ఒకే ఒక్కసారి బుచ్చి, షణ్ముఖం కలిసి హడావుడిగా పరిగెత్తుకుంటూ వచ్చి ఏక ధాటిని "ఇది విన్నావా గురూ" అన్నారు.

"ఏది?" అన్నాను నేను అయోమయంగా చూస్తూ. వాళ్ళ హడావుడీ, కంగారూ చూడవలసిందే గాని చెబితే ఊహించటం చాలా కష్టం.

"మన వనజ సంగతి!"

"ఏమయిందేవిటి వనజకు?"

నీవు చెప్పు అంటే నీవు చెప్పు అన్నట్లుగా ఒకరి వంక ఒకరు చూసుకోసాగారు.

"ఇంతకూ ఆ నస్సెన్సు నస్పెన్సు చేసి త్వరగా వెలువరించండోయ్ ఆ వార్త" అన్నాను విసుగ్గా నేను.

చివరకు షణ్ముఖం నోరు తెరిచాడు.

"గురూ, నీకు తెలుసుగా మామూ కథలు. ముందు నీవు అచ్చం సినీహీరోలా ఉంటావని బుచ్చిగాణ్ణి, తరవాత మీరు సాక్షాత్తూ రామారావేనని నన్ను ఎంతగానో నోరు ఊరించింది. చివరకు. . ."

"చివరకు రాజనాలలాటి బావగాణ్ణి చేసుకోబోతున్నది అవునా" అన్నాను నేను రైడరును సులువుగా సాధించిన విద్యార్థి ధోరణిలో.

"నోనో గురూ, రమణారెడ్డిలాటి విన్ను చేసుకోబోతున్నది. పెండ్లి చేసికొంటే నిన్ను తప్ప మరెవ్వరినీ చేసుకోనని మా ఇద్దరి ముందు ఢంకా బజాయించి చెప్పేసింది" అన్నాడు బుచ్చి నా వంక అదోలా చూస్తూ.


తేరుకొనేసరికి నాకు సరిగా రెండు నిమిషాలు పట్టింది.


"బ్రేవో బాయిస్. అయితే మీరు తప్పకుండా ఇప్పటినుండి కానుకలు సిద్ధం చేసికొని మరీ రండి మోడరన్ కేఫ్‌లో డిన్నరుకు. మర్చిపోయేరు సుమా" అంటూ చిరునవ్వు నవ్వాను, ఆకాశంలో మెరుస్తున్న ఇంద్రధనుస్సుతో దోబూచులాడుతూన్న గాలిపటాలవైపు దృష్టి సారిస్తూ.

"కంగ్రాచ్యులేషన్సు గురూ" అన్నారు శివ్యద్వయం లేని నవ్వు తెచ్చిపెట్టుకుంటూ.

"థాంక్యూ బాయిస్" అంటూ చెరొక సిగరెట్ అందించాను, నే నొకటి తీసికొని వెలిగించుకుంటూ. ★

దగ్గు నివారిణి. తిరగబెట్టకుండా దగ్గును ఇప్పుడె నిర్మూలించండి. ఖరీదు రు. 157-15 ట్రయల్ రు. 12-13.
చెవుడు. పూర్తి కోర్సుద్వారా చెవుడు పూర్తిగా నయమగును. పూర్తి కోర్సు రు. 147-15. ట్రయల్ రు. 24-97 న. పై.
కంటిలోని పొర. పక్వమైనా, కాకపోయినా, ఆపరేషన్ లేకుండా రు. 87-97 న. పై. లకు తప్పక నయం చేయబడను.
జాబుల ఇంగ్లీషులో వ్రాయండి.
DR. SHERMAN, F.C.S.
181, R. N. Guha Road, Calcutta-28

వాయిదా చెల్లుబడులమీద ట్రాన్సిస్టర్
రు. 320/-ల ఖరీదయే ప్రపంచప్రసిద్ధమైన 3 బాండ, అఖిల ప్రపంచ పోర్టబుల్ "ఎస్కార్ట్" ట్రాన్సిస్టర్‌ను రు. 10/-ల నెలసరి వాయిదాలమీద పొందండి. ఇండియాలో ప్రతిపోనుకు, గ్రామానికి పంపబడుతుంది. వ్రాయండి:

JAPAN AGENCIES (A.P.-10)
Post Box 1194, Delhi-6.

సంవత్సరాల తరబడి పరీక్షించబడినది! వేలకొలది ప్రజలచె పరీక్షించబడినది!
ఆరోగ్యమైన, దృఢమైన శిశువులను పొందండి!
దాంపత్య జీవితంలోని బలహీనత గూర్చి మీరు చింతపడవద్దు

జీవన స్పెషల్
రుచియైన ఆయుర్వేద టానిక్, ఉత్తమ గుణములుకలది. కోల్పోయిన శక్తిని చేకూర్చి మీ దాంపత్య జీవితాన్ని ఆనందమయం చేస్తుంది. స్త్రీలు ప్రసవానంతరం "జీవన స్పెషల్" సేవించిన, యవ్వనవతులుగా ఉందురు.
త్వరిత ఫలితానికి:
ఆవు లేక గేదె పాలు మంచిది—కావలసినంత దేహవ్యాయామం చేయవలెను—
ముఖ్యగమనిక "జీవన స్పెషల్" మీదేహాన్ని తొందరగా పోషించు శక్తిగలది కాబట్టి మూడు వారములు సేవించిన తరువాత ఒక వారంరోజులు మానివేయుట చాల అవసరం. లేనియెడల లావైపోదురు లేక దాంపత్య వాంఛ అధికమగును. ఆరోగ్యం, బలం చేకూరిన వెంటనే మానివేయవలెను. 450 గ్రాముల ప్యాకింగ్‌లో లభించును. ధర రు. 10/— ప్యాకింగు, పోస్టేజి అదనం.
మేము క్రొత్తగా ప్రవేశపెట్టినది:—"అమృతలేపనం"
"జీవన స్పెషల్"కు తోడు విక్కీరి పటువైనది. 25 మి.లీ.ల సీసా 1 కి రు. 10/—లు. వివరం. ఉచిత లిటరేచరుకు వ్రాయండి. సగం విలువ అడ్వాన్సుగా ఆర్డర్లతో పంపవలెను. మిగిలినది వి. పి. పి. మీద చెల్లించవలెను. ఆర్డర్లు దిగువ అడ్రసుకు పంపవలెను.
ఉత్తరములన్నియు ఇంగ్లీషులోనే వ్రాయవలెను.
Manager, Jeevamritham Oushada Sala,
CALICUT-1, (S. INDIA)
Chief Physician: Dr. K. N. RAMDAS, Vaidya Vibhooshanam,
Class "A" Regd. Medical Practitioner.
ఫోన్: 3607 & 2419, నివాసం: 2345
షరా: స్టాకిస్టులు కావలెను. షరతు, నిబంధనలకు వ్రాయండి.